No. of Printed Pages : 8

**SAE-103**

# 2017

# HISTORY & INDIAN CONSTITUTION

## PAPER II

*Time : 3 hours* *Maximum Marks : 150*

---

***Instructions :***

*(i) The question paper is in three sections. The candidate has to write answers to 15 questions with 5 questions compulsorily from each section. Each question carries 10 marks.*

*(ii) Enough space is available in the Answer Sheet for writing all answers. There is no provision for additional Answer Sheets.*

*(iii) The candidate has to write his answers in the medium chosen by him only. If there is any deviation from paper to paper or part of the paper, the candidature would become invalid.*

*(iv) Underlining or highlighting or putting special marks in answers would make the Answer Sheet invalid. Writing in different inks would also make the paper invalid. Candidates must use either blue or black ink only. Otherwise, the paper will be treated as invalid.*

*(v) Though the paper in English is taken as standard for valuation under normal circumstances, if necessary, a balanced view would be taken after comparing English and Telugu versions.*

**సూచనలు :**

(i) ప్రశ్న పత్రములో మూడు భాగములు ఉన్నవి. అభ్యర్థి ప్రతి భాగమునుండి తప్పనిసరిగా 5 ప్రశ్నలు చొప్పున మొత్తం 15 ప్రశ్నలకు సమాధానాలు వ్రాయవలెను. ప్రతి ప్రశ్నకు 10 మార్కులు ఉంటాయి.

(ii) సమాధాన పత్రములో అన్ని జవాబులు వ్రాయుటకు తగిన స్థలము కలదు. అదనపు సమాధాన పత్రము ఇచ్చు సౌకర్యము లేదు.

(iii) అభ్యర్థి తాను ఎన్నుకొన్న మాధ్యమములోనే జవాబులు వ్రాయవలెను. ఒక ప్రశ్న పత్రము మరియు ఇంకొక ప్రశ్నపత్రముల మధ్య కానీ లేక ఒకే ప్రశ్న పత్రములో కానీ, రెండు వేరు వేరు భాషలలో వ్రాసినట్లైతే, ప్రశ్న పత్రము మదింపు చేయబడదు.

(iv) జవాబుల క్రింద గీత గీసినా లేక హైలైట్ చేసినా లేక ఏదైనా ప్రత్యేక మైన గుర్తు పెట్టినా, జవాబు పత్రము మదింపు చేయబడదు. అదే విధముగా జవాబులు వేరు వేరు రంగుల సిరాతో కూడా వ్రాయరాదు. అభ్యర్థులు కేవలము నీలి రంగు సిరా కానీ నల్ల సిరా కానీ వాడవలెను. లేనిచో జవాబు పత్రము మదింపు చేయబడదు.

(v) ప్రశ్న పత్రము మదింపు చేయునపుడు ఆంగ్లము లోని పత్రమును ప్రామాణికముగా తీసుకొన్నప్పటికీ, అవసరం అయితే ఆంగ్లములోని మరియు తెలుగు లోని పత్రములను పరిశీలించి, సంతులనాత్మక నిర్ణయము తీసుకొనబడుతుంది.

## SECTION I

## భాగము I

1. (a) Explain in what respects the Harappan civilization differed from that of the later Vedic civilization.

**OR**

(b) What do you know about Sangam age ? How does Sangam age literature help us in knowing the political and cultural life of that age ?

(అ) హరప్పా నాగరికత, మలి వేద నాగరికత కంటే ఏ విధమైన తేడా కలిగినదో వివరించండి ?

**లేక**

(ఆ) సంగం కాలము గురించి మీకు ఏమి తెలియును ? సంగం కాలపు సాహిత్యము ఆ నాటి రాజకీయ మరియు సాంస్కృతిక జీవనము గురించి తెలుసుకొనుటకు ఎట్లు ఉపయోగపడును ?

2. (a) Analyse the cultural contribution of Cholas and explain their contribution for the cultural expansion in South East Asia.

**OR**

(b) Explain Sufism and discuss its main principles, important orders and their influence on the Indian society.

(అ) చోళుల సాంస్కృతిక సేవలను విశ్లేషించి, ఆగ్నేయాసియాలో సాంస్కృతిక వ్యాప్తిలో వారి పాత్రను వివరించండి ?

**లేక**

(ఆ) సూఫీయిజం ను వివరించి, దాని ముఖ్య సిద్ధాంతాలు, ప్రముఖ శాఖలు మరియు భారత సమాజముపై దాని ప్రభావాన్ని గురించి చర్చించండి ?

3. (a) State the reasons for the rise of Chhatrapati Shivaji and also describe the administrative, military and land revenue systems of his empire.

**OR**

(b) Describe the impact of the Revolt of 1857 on British Rule in India. What were the major changes in the British policies and rule after the revolt ?

(అ) ఛత్రపతి శివాజీ యొక్క ఎదుగుదలకు కారణములు తెలుపండి మరియు ఆయన రాజ్యములోని పాలనా, సైనిక మరియు భూమి శిస్తు వ్యవస్థలను వివరించండి ?

**లేక**

(ఆ) భారత దేశములో బ్రిటిష్ పాలనపై, 1857 తిరుగుబాటు యొక్క ప్రభావమును వివరించండి. తిరుగుబాటు తరువాత, బ్రిటిష్ వారి విధానాలలో మరియు పాలనలో వచ్చిన ముఖ్యమైన మార్పులు ఏవి ?

4. (a) Describe the impact of the teachings of Swami Vivekananda in arousing nationalistic feeling and the spirit of service in Indians.

**OR**

(b) Describe the contribution of Narayana Guru in social awakening and the result of his teachings on society.

(అ) భారతీయులలో జాతీయవాద భావనను మరియు సేవా స్ఫూర్తిని మేలుకొల్పడములో, స్వామి వివేకానంద బోధనల ప్రభావాన్ని వివరించండి ?

**లేక**

(ఆ) సామాజిక జాగృతిలో నారాయణ గురు పాత్రను మరియు సమాజముపై ఆయన బోధనల ఫలితాన్ని వివరించండి ?

5. (a) Discuss the contribution of the Revolutionary Nationalists to the Freedom Movement and their impact on the British Rule.

**OR**

(b) "Gandhi was a politician among saints and a saint among politicians." Discuss.

(అ) స్వాంతంత్ర్యోద్యమములో విప్లవ జాతీయవాదుల పాత్రను మరియు బ్రిటిష్ పాలనపై వారి ప్రభావాన్ని వివరించండి ?

**లేక**

(ఆ) "గాంధీ ఋషులలో ఒక రాజకీయవేత్త మరియు రాజకీయవేత్తలలో ఒక ఋషి." వివరించండి.

## SECTION II

## భాగము II

**6.** (a) Trace the origin and expansion of the Satavahana power and describe their contribution to religion and literature.

**OR**

(b) Explain the political significance of Vengi Chalukyas and describe their role in moulding the culture of the Andhras.

**(అ)** శాతవాహనుల ఆవిర్భావము మరియు వ్యాప్తిగురించి తెలిపి, మత, సాహిత్య రంగాలలో వారి కృషిని వివరించండి ?

**లేక**

**(ఆ)** వేంగీ చాళుక్యుల రాజకీయ ప్రాధాన్యతను వివరించి, ఆంధ్ర సంస్కృతిని రూపుదిద్దటములో వారి పాత్రను వివరించండి ?

**7.** (a) Critically analyse the growth of Telugu language and literature between 1000 AD and 1500 AD.

**OR**

(b) Describe the characteristics of Vijayanagara architecture.

**(అ)** క్రీస్తు శకము 1000 మరియు 1500 సంవత్సరముల మధ్య, తెలుగు భాష మరియు సాహిత్య వికాసములను, విమర్శనాత్మకముగా విశ్లేషించండి ?

**లేక**

**(ఆ)** విజయ నగర వాస్తుకళ యొక్క లక్షణాలను వివరించండి ?

**8.** (a) State the influence of Brahma Samaj Movement on the social reformers of Andhra and highlight how that ideology is reflected in their writings.

**OR**

(b) Assess the role of Western education and contribution of Christian Missionaries in the socio-cultural awakening in Andhra.

(అ) ఆంధ్ర దేశ సంఘ సంస్కర్తలపై బ్రహ్మ సమాజ ఉద్యమ ప్రభావాన్ని తెలిపి, వారి రచనలలో ఆ భావజాలము ఎంతమేర ఉన్నదో గుర్తింపుము ?

**లేక**

(ఆ) ఆంధ్ర దేశపు సాంఘిక, సాంస్కృతిక రంగాలను జాగృత పరచడములో, పాశ్చాత్య విద్యా ప్రభావాన్ని మరియు క్రైస్తవ మిషనరీల పాత్రను మదింపు చేయుము ?

**9.** (a) Critically examine the objectives and results of the movement of Tripuraneni Ramaswamy Chowdary.

**OR**

(b) Describe the reasons and state the important events that led to the formation of Andhra Pradesh State in 1956.

(అ) త్రిపురనేని రామస్వామి చౌదరి యొక్క ఉద్యమ లక్ష్యాలు మరియు ఫలితాలను విమర్శనాత్మకముగా విశ్లేషించండి ?

**లేక**

(ఆ) 1956లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రము ఏర్పడటానికి గల కారణాలు మరియు దారి తీసిన ముఖ్య సంఘటనలను వివరించండి ?

**10.** (a) Evaluate the seriousness of the problems in reorganisation of Andhra Pradesh with reference to the financial position of the State of Andhra Pradesh immediately after reorganisation.

**OR**

(b) Explain the problems encountered till now in bifurcation of assets of institutions mentioned in Schedule IX and Schedule X of the Andhra Pradesh Reorganisation Act, 2014.

(అ) ఆంధ్ర ప్రదేశ్ పున్వర్వ్యస్థీకరణ జరిగిన వెంటనే, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని, ఆంధ్ర ప్రదేశ్ పున్వర్వ్యస్థీకరణ లోని సమస్యల తీవ్రతను విశ్లేషించండి ?

**లేక**

(ఆ) ఆంధ్ర ప్రదేశ్ పున్వర్వ్యవస్థీకరణ చట్టము, 2014 లోని IXవ మరియు Xవ షెడ్యూళ్లలో తెలుపబడిన సంస్థల విభజనలో ఇప్పటివరకు ఎదురైన సమస్యలను వివరించండి ?

## SECTION III

## భాగము III

**11.** (a) The Indian Constitution provides for a democratic system in India. In this backdrop, briefly analyse the constitutional provisions with regard to tyranny of majority and appeasement of minority.

**OR**

(b) "In spite of unitary features of the Constitution, federalism survived in India." Comment.

(అ) భారత రాజ్యాంగము, భారత దేశానికి ప్రజాస్వామ్య వ్యవస్థను అందిస్తుంది. ఈ నేపధ్యములో, నిరంకుశ మెజారిటీ మరియు అల్ప సంఖ్యాకుల బుజ్జగింపుల విషయములో రాజ్యాంగ అధికరణములను క్లుప్తముగా విశ్లేషించండి.

**లేక**

(ఆ) "ఏక కేంద్ర లక్షణాలు ఉన్నప్పటికీ, సమాఖ్య వాదము భారత్ లో నిలిచి వున్నది." వ్యాఖ్యానించండి.

**12.** (a) What is office of profit ? Critically analyse the developments in India on this issue.

**OR**

(b) Distinguish between Judicial Review and Judicial Activism and also cite the important decisions of the Supreme Court on the two subjects.

(అ) లాభదాయక పదవి అనగా నేమి ? భారత దేశములో ఈ విషయముపై సంభవించిన పరిణామాలను విమర్శనాత్మకముగా విశ్లేషించండి ?

**లేక**

(ఆ) న్యాయ సమీక్ష మరియు న్యాయ క్రియాశీలత (ఆక్టివిజం) ల మధ్య భేదాన్ని గుర్తించండి మరియు ఈ రెండు విషయాలపై అత్యున్నత న్యాయస్థానము వెలువరించిన ముఖ్య తీర్పులను ఉదాహరించండి ?

**13.** (a) Describe the formation and functions of Inter-State Council. State some of the important decisions taken by the Inter-State Council in the last 3 years.

**OR**

(b) Briefly describe the recommendations of $14^{th}$ Finance Commission with regard to devolution of funds to rural local bodies (Panchayati Raj Institutions). What measures have been implemented by the Government of India for monitoring and audit of the finances of Panchayati Raj Institutions ?

(అ) అంతర రాష్ట్ర కౌన్సిల్ యొక్క ఏర్పాటు మరియు విధులను వివరించండి ? గత మూడు సంవత్సరాలలో, అంతర రాష్ట్ర కౌన్సిల్ తీసుకొన్న ముఖ్య నిర్ణయాలలో కొన్నింటిని తెలుపండి ?

**లేక**

(ఆ) గ్రామీణ స్థానిక సంస్థలకు (పంచాయతీ రాజ్ సంస్థలు) నిధుల సంక్రమణ విషయములో, 14వ ఆర్థిక సంఘము చేసిన సిఫార్సులను క్లుప్తముగా వివరించండి. పంచాయతీ రాజ్ సంస్థల ఆర్థిక పర్యవేక్షణ మరియు ఆడిట్ విషయములో భారత ప్రభుత్వము ఏ చర్యలను అమలు చేసింది ?

**14.** (a) What is the difference between a National party and a Regional party, in case of parties recognised by the Election Commission of India ? Explain the features of the Indian party system.

**OR**

(b) Mention the important events in usage of Electronic Voting Machines (EVMs) in elections in India. Analyse the recent allegations on tampering of EVMs and suggest solutions.

(అ) భారత ఎన్నికల సంఘుపు గుర్తింపు పొందిన జాతీయ పార్టీ మరియు ప్రాంతీయ పార్టీల మధ్య భేదాన్ని తెలుపండి. భారత దేశములోని పార్టీ వ్యవస్థ యొక్క లక్షణాలను వివరించండి ?

**లేక**

(ఆ) భారత దేశంలో ఎన్నికలలో ఎలక్రానిక్ ఓటింగ్ యంత్రాల వినియోగములో ముఖ్య సంఘటనలను తెలుపండి. ఎలక్రానిక్ ఓటింగ్ యంత్రాల వినియోగములో అక్రమాలపై ఇటీవల వచ్చిన ఆరోపణలను విశ్లేషించి, పరిష్కారాలను సూచించండి.

15. (a) “The Right to Information Act is meant only for providing information but not grievance redressal.” Comment.

**OR**

(b) What are the functions of the National Commission for Women ?

(అ) “సమాచార హక్కు చట్టము కేవలము సమాచారాన్ని ఇవ్వడానికి మాత్రమే, ఫిర్యాదులు పరిష్కరించడానికి కాదు.” వ్యాఖ్యానించండి.

**లేక**

(ఆ) జాతీయ మహిళా కమీషన్ యొక్క విధులను తెలుపండి ?